స్కెచ్

# కల

కన్‌రాజు

ఫ్యాక్టరీ గొట్టాల్లోంచి దుమ్ము చిమ్ముతోంది- అసహ్యంగా, మురికిగా, చెట్ల మీద, తళతళలాడే గచ్చుమీద, కళ్లల్లో, ముక్కుల్లో, జుట్టులో, మెదట్లో అంతటా దుమ్ము పేరుకపోతోంది. ఉక్కిరి బిక్కిరిచేసే ఈ దుమ్ములోకూడా మనుషులు కళ్ల నులుముకుంటూ, దగ్గుతూ, ఎండిన పెదిమలను నాక్కుంటూ గొనుక్కుంటూ, ఊరు పేరు లేకుండా తిట్టుకుంటూ పనిచేస్తుంటారు- జ్వరమొచ్చిన పసివాడు నిదురలో బెదిరినట్టుగా రాకాసిగొంతుతో మాటిమాటికికూసే సైరనుకూతకు బెదురుతూ తడబడుతూ దుమ్ములో తిరుగుతుంటారు. రాత్రిళ్లు ఇంటిదగ్గర భార్యాపిల్లలను వొదిలి- ఆఖరి నెత్తురు బొట్టుదాకా ఈ దుమ్ములోనే ఇంకించి డబ్బు సృష్టించి ఎక్కడోదుమ్ము కనిపించకుండా ఏర్‌కండీషన్ గదుల్లోఉన్న కాళ్ళదగ్గర పోస్తారు.. ఈబతుకు ఎంతో పవిత్రమైందిగా ఎంచుతున్నట్టు నటిస్తూ, వంగివంగి సలాములు కొడుతూ, దయ్యాల్లాగా ఈదుమ్ములోనే ఎన్నో సంవత్సరాలనుంచి దేనికోసమో వెతుకుతున్న వాళ్ళలాగా ఈదుమ్ములోనే తారట్లాడుతుంటారు.

గాలివీస్తోంది గోదావరిమీదినుంచి చల్లగా- కాని ఇక్కడికి రావడంతోటే ఈ గాలికూడా కలుషితమైపోయింది. ఈగాలికూడా వాడుసృష్టించిన ఆశల మాయజాలప్పు దుమ్మును మోస్తోంది విధిలేక.- ఈగాలికూడా ఇక్కడ వానికరెన్సీ నోట్లకు లొంగిపోయింది. ఇదేగాలిని మోసంచేయడానికి నిన్న మొటిమెలమొఖపు పూరేడుకండ్ల ఖద్దరు బట్టలవాడు ఎడంచంకలో తోలుబ్యాగుంచుకొని అదేపనిగా యంత్రాల రొద చేసినట్టు మాట్లాడిపోయాడు. కార్మికులు వంచిన తలలెత్తలేదు- పెదవి కదపలేదు- ఒకరిద్దరు నీరసంగా గొణిగారు- అది వాళ్ల గొంతుదాటలేదు- ఇవ్వాల్లే ఇంకొకడు- వీడు మాట్లాడిందిఅంటే- చేతులుతిప్పడం ఎక్కువ మళ్లీమామూలే- ఈమాటలు ఈ ఫ్యాక్టరీ యంత్రాలరొద మొదలైన దగ్గరినుంచి వింటూనేఉన్నారు- పెదవులు చప్పరించేస్తున్నారు- ఫ్యాక్టరీ సైరన్ ప్రతిరోజు కూస్తూనేఉన్నది.

"ఇదేదుమ్మును వాని ఏర్‌కండీషన్ కండ్లల్లోకి చిమ్మగలిగితే" ఆమాట గురించి ఎవరూ పట్టించుకున్నట్టు కనిపించరు- వాళ్ల దుమ్మునిండిన మెదళ్లలోకి రేపటి ఆశలవైఫల్యం గురించిన ఆలోచనరాదు- రాత్రీపగలూ జీవితమంతా యంత్రి ఘాతముల కోరలుతోముతూ, గ్రీసుఆయిలు ఓడే మొఖాలతో ఈ

దగా గురించిన ఆలోచనకు సమయంలేదు పైకిరాగలడన్న కొడుకు చదువులకుట్రలో ఇరుక్కొని గిలగిల్లాడి. బతుకుతూ చచ్చినట్టు వీధులవెంట ఎంగిలి విస్తర్లకోసం ఎత్తుకుండీలచుట్టూ నాలుక వేళ్లాడేసుకొని తిరిగేకుక్కలా ఉద్యోగాలకోసం తిరుగుతాడు తన తండ్రితోమే యంత్రాల యజమానులు లాభంగురించి మనుషులకంటే యంత్రాలనే ఎక్కువగా నమ్ముకుంటారని ఆ నిరుద్యోగి అర్థంచేసుకోడు. కూలుదువ్యాపార సంస్కృతిలో పెంచుకున్నకోర్కెలు వయసుమీరి అయితే గొంతు నులుముకుంటాయి. లేకుంటే కడుపు చేసుకుంటాయి. అక్కణ్ణుంచి పడుపువృత్తి సాలెగూడులో ఇరుక్కుపోయిన ఈగలా కొట్టుకుంటుంది.

యంత్రాలా మనిషినోరు నొక్కుతాయి. అప్పుడు ఏడ్వడానికికూడా నోరు పడిపోతుంది. వంగిపోయిన పాతచెప్పులాంటి బూసుకండ్లముసలి మిల్లు అటెండరుకి వళ్లే కడుపుఉబ్బుతుంది. కండ్లుతేలవేసి అయిపోయింది. సెట్టింగవుతైపోయిందని బస్కీలుతీసిన ఆ అటెండరు తల వేలాడేసినట్టుగా వేలాడేస్తారు. "రాసిపెట్టినచావు" గురించి గొనగడంతప్ప ఎవని ఎండిపోయిన కళ్లల్లోనూ నీళ్లారవు.

దగాపడ్డమని తెలుసుకునేసరికి పిడికిలి నిర్జీవమైంది. జీవమున్నప్పుడు పిడికిట్లో సత్తి ఉన్నప్పుడు ఇనుపఊచలమీద. యంత్రాల అవయవాలమీద దెబ్బవేయడానికి రక్తం ఇగిరిపోయింది.

నువ్వు....

ఒంటరిగా గొణుగుతూ, తిట్టుకుంటూ, సమాధానపడుకుంటూ బేరీజు వేసుకుంటూ, మాటలను కూడదీసుకుంటూ, కార్మికులచుట్టు తిరుగుతుంటావు. రణగొణధ్వనిలో నీమాటలు వినిపించవు. మాటలు, తిట్లు, కోపాల మెరుగుడు, కసురుడు, యంత్రాల చప్పుడుతప్ప వినజాలని చెవులు నీమాటల పట్టించుకోవు.

"రూపాయల కాయిదాలు గారడీచేస్తున్నాయి. నీరక్తం, మూలుగు, సుఖంఅన్నీ అన్నీ ఈ దుమ్ముకింద నలిగిపోతున్నాయి". అంటావునువ్వు. ఇదేదో పిచ్చివాడి ప్రేలాపన అనుకుంటారు విన్నవాళ్ళు, చెవులు దిమ్మెక్కినవాళ్లు నీనోటికేదో రోగమొచ్చిందనుకుంటారు.

మహా అయితే మరో రూపాయినోటుకో. సగంపూట సెలవుకోతప్ప చేసిన వాళ్లలాగా, తలలువంచుకొని గేటుముందు నిలుచుంటారు.— ఆమాత్రానికి యజమానులు పంచిన తలలమీద లాఠీచార్జీ చేయించుతారు. మాటలు నేర్చిన తెల్లబట్టల

రూపాయో, పావురోజు సెలవోయిస్తారు యజమానులు- తూకం సరిపోతుంది.... అంతకంటె ముందుకు జరుగదు పరిస్థితి.

నీ మెదట్లో మళ్లీ ఆలోచన- నీ కళ్లల్లో అదేమంట- నిదురరాక కోపం పోక గొనుగడం- పుస్తకాలు- సనుగుడు- అశ- నెత్తురుపూసుకున్న జెండమీద అచంచల విశ్వాసం. అమరవీరుల ఆశయం- పారిస్ కమ్యూన్- 1917 మాస్కో, 1949 స్క్వేర్ మైదానంలో మావో చప్పట్లకు ముందు ఏడుపు. హోచిమిన్ కవిత్వం.... డార్జిలింగులో సూర్యోదయం- శ్రీకాకుళం కొండల్లో ఇంకిన సత్యం నెత్తురు మెరుపు- గోదావరి అవలి ఈవలి ఒడ్డు పురిటినొప్పులు- అన్నీ నీ ఊపిరిలో మార్పుమీద నమ్మకాన్ని ఊదుతాయి- ఈ నమ్మకం ఆత్మత్యాగంతో కూడుకున్నది. ఈ నమ్మకం ఎంతో ఉన్నతమైంది.

మళ్లీ దుమ్ములో యంత్రాలచుట్టూ- నీ ఆశలను, కలలను పేరుస్తూగొనుగుతూ- మరో ప్రపంచం గురించి, దుమ్ములేని ప్రపంచం గురించి, యజమానుల మొరుగుడు, క్రూరమైన, దురాశా పూరితమైన లాభాపేక్షలేని- మానవులు జంతువులుగా, సగం చచ్చినవాళ్ళుగా, బానిసలుగా, బద్మాషులుగా కాకుండా మానవులుగా బతుకగల సమాజం గురించి చెప్పుకొస్తావు- ఎప్పుడో ఒకప్పుడు ఆగద్దచూపుల లొటపెట పెదువుల దుమ్ము అద్దాల నల్లటి ముసలివాడు ఒళ్ళు వజవజలాడుతుండగా చేతిలోని సుత్తి ఎత్తిపట్టుకుంటాడని నీఆశ— ఆ ఎండిపోయిన రొమ్ము టాలీచెక్కర్ నూనెమరకల ఖాళీ కాగితపు పొట్లాల మధ్యనుంచి, పవ్వ బ్రాండి ఖాళీసీసాల మధ్యనుంచి సన్నని ఏడుపు గొంతుతో "కిరోసిన్ పోసుకొని నా భార్య చచ్చినందుకు కసిగా కిరోసిన్ ఈ వ్యవస్థ మీదనే పోస్తాను" అంటాడని నీ ఆందోళన. ఆ మిడతగుడ్ల పొట్టిబట్టతల గోధుమ రంగు ఎండుపెదిమల నడీడు డ్రిప్పుమన్ "గోదావరితీరం పల్లెటూళ్లకు మల్లే బతుకుంటుందా ?" అంటాడని నీ ఎదురుచూపు- ఆ పొట్టిఅమ్మోరు మచ్చల మిషనిస్టు తనపెళ్ళాం తను ఎప్పటికైనా కలిసి జీవించగలమా ? అని అడుగుతాడనుకుంటావు- ఆ గూని గ్రీసర్ "తనకొడుక్కు ఉద్యోగం దొరుకుతుందా"అని ఆ గడకర్రలాంటి, చప్పిడిదవడల, తాబేలుపీపులాంటి మొఖంగల ఇంజినీరు గొంతు వణుకుతుండగా "My first wife died because of this cruel inhuman work" (నా భార్య కూడ ఈ అమానుషమైన పనివల్లనే చనిపోయింది) అంటాడని నీఆశ.

ఎవరు ఏదీఅనరు- మాట్లాడరు- విననట్టునటిస్తారు. కాని అన్నీవింటూనే ఉంటారు. అన్నీ గమనిస్తూనే ఉంటారు. ఫ్యాక్టరీగోడకతికించిన ఎర్రవాల్‌పోస్టరు దొంగతనంగా అందరుచదువుతారు- మెడలురిక్కించి కిలిన్ ప్లాటుఫారంమీన్నుంచి గోదావరివేపుచూస్తూనే ఉంటారు.

అనువాద కథ:

# విలువలు

చెహ్‌జంగ్ గ్రామం చేరను చాలారోజులు పట్టేట్లేవుంది. ఈలోగా మా కంపెనీ మొత్తంమీద ఒక్క బియ్యపుగింజ కూడా లేకుండా పోయింది. ఇంతగా ఆకలి దప్పులతో పలపల మాడటం మాలో చాలా మందికి యిదే మొదటిసారి. ఇక మాకు ఆహారంగా మిగిలిందల్లా గుర్రపు ఎముకలు; గుర్రపు పెంటలో జీర్ణంకాక మిగిలిన బార్లీగింజలు. సైన్యపు వెనక శ్రేణిలో వుండటంతో దీనికైనా ఎల్లప్పుడూ నోచుకోగలమా అంటే, అదీ సందేహమే। చాలామంది కామ్రేడ్లు ఆకలికీ మెలికలు తిరిగిపోతూ, వెనకబడిపోతున్నారు. కంటికికనబడ్డ దుంపలు, గడ్డి.... ఏదైతేనేం, పరమ సంతోషంగా వండుకుతింటున్నాం. ఆ వంట కషాయం కావచ్చుగాని, వుత్త నీళ్ళకన్నా మెరుగే.

"ఆకలికీ ఓర్చుకోండి.

విజయంకోసం - విప్లవం కోసం

పదండి ముందుకు, పదండి పోదాం-" అన్నదే మా సమరనినాదం.

త్వరలో చెహ్‌జంగ్ గ్రామం చేరుతున్నామని ఎవరో చెప్పేసరికీ, మా కళ్ళ ముందేదో ఆశ మెర మెర లాడింది. మా అందరికీ పెద్దవిందు దొరకచ్చనే అనుకొన్నాం. జబ్బుపడి, వెనకబడ్డవాళ్ళు కూడా, కాళ్ళీడ్చుకొంటూ మమ్మల్నికలిశారు. నడవలేని స్థితిలో వున్నవాళ్ళు సహచరుల ఆసరాతో వూరుచేరుతున్నారు. మా అందరి చూపు ఆ గ్రామంమీదే. అన్నీ సమృద్ధిగా దొరుకుతాయనే మా ఆశ.

---

నీఆశ కాదుకల కాదుకాదువాస్తవం- బద్దలౌతుంది.

ఎట్లాగా ?

అది నీ కలలాకాదు— వాస్తవంలాగానే.

దుమ్మునిండిన కళ్లు ఎరుపెక్కుతాయి- చెక్కుకుపోయినట్టున్న ముఖంగల పొట్టివాడు అరుస్తుంటాడు- అమ్మోరుమచ్చల మిషనిస్టు గోడపాకుతుంటాడు- గడ్డ కండ్ల ముసలివాడు గెంటుతూ రక్తపురంగుజెండా ఎత్తుతుంటాడు.

అప్పుడు ఏర్‌కండీషన్‌గదుల పునాదులు గజగజలాడుతాయి- ఇదే ఆఖరా ? కాదు.... కానేకాదు.... ఇది కొలిమిలో ఇనుము కరగడమే.... ఇది నేలలోవిత్తనం విత్తడమే - పనిముట్టు తయారుకావాలి- మానవులందరికీ ఉపయోగపడాలి- పంట రావాలి అందరు తినగలగాలి- సమ్మెటదెబ్బలు, ఒళ్లుకాలడాలు, చెమటకారడాలు, నెత్తురుకారడాలు, నీళ్లపెట్టడం- కలుపు, తెగుళ్ళు, మందులు, ప్రకృతిబీభత్సాలు, క్రిమి కీటకాదులు, పశు పక్ష్యాదులు- ఎన్నిటినుంచి రక్షించుకోవాలి.

మానవుడు ప్రకృతిచేతిలో కీలుబొమ్మకాదు- ప్రకృతిని పలుచుకోగలదిట్ట—